# వైఎస్ఆర్ వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 11 ఏప్రిల్ 2025


# శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి...







### శ్రీ సీతా రాముల కళ్యాణం

## చూతము రారండి...

పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం

పౌర్ణమి వెలుగులో కళ్యాణం జరిగే ఏకైక పుణ్యక్షేత్రం!

కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

ఏర్పాటను పరిశీలించిన టిటిడి చైర్మన్,ఈఓ,కడప కలెక్టర్, కడప కలెక్టర్, ఎస్పి

బందోబస్తుకు 2500 మంది పోలీసులు రాక

కోటి గోటి తలంబ్రాలు సమర్పించిన శ్రీకృష్ణ చైతన్య సంఘం

సీతా రాముల కళ్యాణం చూతము రారండి... సిరి కళ్యాణపు బొట్టును పెట్టి... మణి బాసికమును నుదుటను కట్టి... పారాణిని పాదాలకు పెట్టి... పెళ్లికూతురై వెలసిన శ్రీ సీతా కళ్యాణము రారండి...



ముస్తాబైన సీతారాముల కల్యాణ వేదిక

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

సీతారాముల కళ్యాణమంటే ఈ పాట ఏ ఒక్కరి తెలుగువారికైనా గుర్తుకు రావాల్సిందే. తెలుగు ప్రజల మనసుల్లో ఈ పాట చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ పాట వింటున్నట్లయితే సీతారాముల కళ్యాణం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ఈ కళ్యాణ క్రతువే ఒంటిమిట్టలో దేశంలోనే ఏ రామాలయంలో జరగని విధంగా పౌర్ణమి వెలుగులో సీతారాములో కళ్యాణం నేడు జరగనుంది. ఈ కళ్యాణ వేడుకలను తిరుమల తిరుపతి దేవస్థానం అంగరంగ వైభవంగా ఒంటిమిట్టలో నభూతో నభవిష్యత్ అన్నట్లు అన్ని ఏర్పాట్లు సర్వాంగ సుందరంగా సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీసమేతంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి నేడు విచ్చేస్తున్నారు. కళ్యాణానికి పట్టు వస్త్రాలు ,ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. సీతారాముల కల్యాణ

4వ పేజీలో






## ప్రవేశ పరీక్ష 21 వ తేదీకి మార్పు

**చిన్నమండెం ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ అదేశాల మేరకు అదర్శ పాఠశాలలో ఈ నెల 20 వ తేదీన జరగవలసిన 6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 21 వ తేదీకి మార్చినట్లు ప్రిన్సిపాల్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు,20 వ తేదీన ఈస్టర్ పర్వదినం సందర్భంగా 21 వ తేదీకి మార్చినట్లు ఆయన తెలిపారు.కావున ధరకాస్తు చేసు కొన్న విద్యార్థులు వారికి దగ్గరలోని అదర్శ పాఠశాలలో ఈ ప్రవేశ పరీక్షను వ్రాయవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఎన్ఎంయుఏ నాయకులు నిరసన

**మైదుకూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



ఎన్.ఎం.యు.ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ డిపోలో జరుగుతున్న సమస్యలపై గేట్ ముందర నిరసన తెలిపారు. ముఖ్యంగా అమలాపురం డిపోలో 45 రోజుల నుంచి జరుగుతున్న నిరసనలకు మద్దతుగా మైదుకూరులో రెండు రోజులు తలపెట్టిన డిపో సెక్రటరీ రాయుడు ఆధ్వర్యంలో కార్మికులతో ఈ గేట్ మీటింగ్ జయప్రదం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సర్క్యులర్ వెంటనే అమలు చేయాలి,అక్రమ సస్పెన్స్, అక్రమ రిమూవల్స్ ను వెంటనే ఆపాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి ఇవే కాకుండా ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో తెలియజేసిన డిమాండ్స్ తో ఈ గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనయ్య, పోతులూరయ్య, రవి, పురుషోత్తం, ఉత్తమ రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెనుగొండ రవికుమార్‌కు ప్రతిభా అవార్డు

**జమ్మలమడుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన ట్రిపుల్ ఐటీ పరిపాలనాధికారి డా.పెనుగొండ రవికుమార్‌కు డా.బీఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికైనట్లు సౌత్ రన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.పి.నాగయ్య తెలిపారు. 12 సంవత్సరాల నుంచి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అంకిత భావంతో క్రియాశీలకంగా పనిచేస్తూ ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి పాటుపడుతూ అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన జపాన్‌లోని ఏఐజెడ్‌యూ యూనివర్శిటీలో పరిశోధనలు చేసి సాహిత్యం, విద్య, సామాజిక సేవా రంగంలో విశేషమైన కృషి చేసినందుకు గాను ఆయన విలువైన సేవలను గౌరవిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ అవార్డుకు డా.పెనుగొండ రవికుమార్‌ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 13న గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్రకుమార్ సండ్ర, వైస్‌చాన్సలర్ విజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

## ఓటర్ నమోదు కార్యక్రమంపై దిశ నిర్దేశం

**పెద్దమండెం ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



బిఎల్ఓలక అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్

రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పక్కద్బంగా చేపట్టాలని తహసిల్దార్ సయ్యద్ అహ్మద్ గురువారం బిఎల్ఓ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు సిక్స్ సెవెన్ వాటిపై నమోదులో పక్కన బందీగా చేపట్టాలని వాటిపై అవగాహన కలిగించారు ప్రతి ఒక్కరు మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటర్ నమోదును చేయాలని సూచించారు వాటికి సంబంధించిన ఆధార్ కార్డు ఫోటో రేషన్ కార్డ్ తదితర వాటిని విచిత్రంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బిఎల్వోలు పాల్గొన్నారు.

## సామాన్యుడి నెత్తిన గుదిబండ

**జమ్మలమడుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ సెక్రటరీ కామ్రేడ్ ఏసుదాసు స్థానిక ఎన్జీవో కార్యాలయంలో పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ రేట్లను ఏకంగా ఒక్కో సిలిండరుపై రూ.50 పెంచడం చాలా దారుణమన్నారు. ఇప్పటికే అన్ని రకాల ధరలతో సతమతమవుతున్న పేదలపై మరింత ఆర్థిక భారం మోపుతూ పెరిగిన రేటుతో గ్యాస్ బండ రూ.925కి చేరి అనునిత్యం బతుకుబండిని లాగే సామాన్యుడి జీవనానికి గుదిబండలా మారిందన్నారు. చిరు వ్యాపారుల పరిస్థితి మరీ దారుణమన్నారు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంలా మారిందన్నారు. కేంద్రం తక్షణమే గ్యాస్ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు వినయ్‌కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి

**కలికిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

మండలంలోని గుట్టపాలెం పంచాయతీ జంగంపల్లె దళితవాడకు చెందిన మైనర్ మూగ బాలికను అదే గ్రామానికి చెందిన హరి (65) లైంగిక దాడికి పాల్పడడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. బాలికపై వృద్ధుడు హరి ఎవరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడడం జరిగింది. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. గురువారం సాయంత్రం అన్నమయ్య జిల్లా రాయచోటి ఇన్‌ఛార్జి డీఎస్పీ కొండయ్య కలికిరికి చేరుకొని మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడిపై దర్యాప్తు చేపట్టారు.

## ఏవిఆర్,లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలి

**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 10 ప్రభాత వార్త :**



పట్టణంలో ఏవిఆర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి రఘునాథ్‌కి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో విద్యార్థినిలపైన అసభ్యకరంగా, లైంగికంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని వారిపైన ఫోక్సో యాక్ట్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రవేట్ పాఠశాలలపై నిఘా ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే ఏవిఆర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ గుర్తింపును రద్దు చేయాలని లేని పక్షంలో ఆ పాఠశాలల ఎదుట డివైఎఫ్ఐ యువజన సంఘం మరియు మిగతా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె మస్తాన్, షరీఫ్, ఎస్.కె ఆదిల్, ఉపాధ్యక్షులు యువరాజ్, సుధాకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షలో మార్పు.

**కలకడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చేరే విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో మార్పు చేసినట్లు ప్రిన్సిపాల్ మలం షావలి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ జరగవలసిన ఆరవ తరగతిలో చేరే ప్రవేశ పరీక్షను ఈనెల 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 20 తేదీన ఈస్టర్ పండుగ ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్పును చేపట్టినట్లు తెలిపారు.

## 268 దేవాలయాలకు అర్చకుల ఏర్పాటు

**రామాపురం, ఏప్రిల్ 10, ప్రభాత వార్త**



జిల్లాలోని 268 దేవాలయాలకు అర్చకులను ఏర్పాటు చేస్తున్నామని అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని గురువారం బండపల్లి సూర్యనారాయణపురం లో శ్రీ మల్లాలమ్మ తల్లి ఆలయం గువ్వల చెరువు. ఓబుల్ రెడ్డి గారి పల్లి.యర్రమ రెడ్డి గారి పల్లి. రాచపల్లి. వడ్డేపల్లి.పర్వత రెడ్డి గారి పల్లి. నల్లగుట్టపల్లి పాతపల్లి కర్ణపువాండ్లపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాల్లో 268 దేవాలయాలకు దూపదీప నైవేద్యం కొరకు అర్చకులను ఏర్పాటు చేసుకొనుటకు లబిదారులు అర్చకులు దేవుని మొక్కు. పూజ. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని. ఆ దరఖాస్తులను ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాలను పరిశీలించామన్నారు. అర్చకులు దేవాలయాల్లో సక్రమంగా పూజలు చేయకుండా ఉంటే అటువంటి వారిపైనా గ్రామస్తుల ఫిర్యాదు చేసినచో వారిని వెంటనే తొలగించడం జరుగుతుందన్నారు. గుడిలో పూజలు. ధూప దీప నైవేద్యాలు చేసే అర్చకులకు ఒక్కొక్కరికి ప్రభుత్వం నుండి రు 10 వేలు రూపాయలు వారికి వేతనం రూపంలో అందిస్తారు అన్నారు. దేవాలయాల్లో అర్చకులను పరిశీలించిన అనంతరం ఈ నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు.

## పోలీస్ వ్యవస్థకు జగన్ క్షమాపణ చెప్పాలి

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

రాజంపేటలోని పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా రామగిరిలో శాంతిభద్రతలను కాపాడే పోలీసు వ్యవస్థను, మహిళా పోలీసులను కించపరుస్తూ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, పోలీసు వ్యవస్థకు జగన్మోహనరెడ్డి క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. హింస రాజకీయాలకు మారుపేరైన జగన్ నోటి వెంట ఇలాంటి మాటలే వస్తాయని జనం అనుకుంటున్నారన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుంటే మీరు ఇలాంటి చర్యలకు పాల్పడడం మంచి పరిణామం కాదన్నారు. పోలీస్ వ్యవస్థకు మీరు బహిరంగ క్షమాపణ చెప్పాలని మరొక్కసారి బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు వివి రమణ పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి బిజెపి నాయకులు తోట నాగేశ్వరయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## నవజాత శిశువు కు మురుపాలే అమృతం



**రామాపురం; ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రి పాలు అమృతంతో సమానం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం గర్భవతులకు బాలింతల సమావేశంలో మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులకు సూచించారు అప్పుడే పుట్టిన బిడ్డకు మురిపాలు త్రాగించడం వల్ల వ్యాధి నిరోధిక శక్తి బిడ్డకు సంపుష్టిగా లభిస్తుంది అన్నారు తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధులు కాకుండా ఉంటాయన్నారు ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్త ప్రసన్న ఆయా గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లిలు పాల్గొన్నారు.

## యువత సమాజ సేవ కోసం స్కౌట్స్ మరియు గైడ్స్



యూనిఫామ్ అందజేస్తున్న ప్రిన్సిపల్ రాజ్ కుమార్

**లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

యువత సమాజ సేవ కోసం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే అనే సంస్థను ఏర్పాటు చేశారని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 24 మంది విద్యార్థులను స్కౌట్స్ మరియు గైడ్స్ విభాగానికి ఎంపిక చేసి వారు వారం రోజులు పాటు శిక్షణ పొందారని శిక్షణ పొందిన విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే దియువత సమస్త దీని లక్ష్యం యువతలో వ్యక్తిత్వం శారీరక దృఢత్వం సేవాభావాన్ని పెంపొందించడం బాధ్యతాయుతమైన పౌరులుగా మార్చడానికే ప్రోత్సహించడమే ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగయ్య స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యాపకులు సుజాత శ్రీనివాసులు సుమియా. నిత్య పూజయ్య సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశువులకు ముర్రిపాలు ఎంతో శ్రేయస్కరం

**లక్కిరెడ్డిపల్లి ; ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



బిడ్డ పుట్టిన వెంటనే శిష్యులకు తల్లి మురిపాలు ఎంతో శ్రేయస్కరమని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు అంగన్వాడి పక్షోక్షవాల్లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం దేవళంపల్లి ఒక్కంటి వారి పల్లి అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ శిశువు పుట్టిన ప్రతినెల టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం కావాలన్నారు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పాలు గుడ్లు, ఆకుకూరలు పప్పు కూరలు సద్దినం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మీదేవి అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటి స్థల ఆక్రమణ పై విచారణ

**పీలేరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



బాధితులతో మాట్లాడుతున్న తహసిల్దార్

పీలేరు మండలం జాండ్ల పంచాయితీ నల్లగుట్టపల్లె తండా కు చెందిన పార్వతమ్మ ఇంటి ముందర దారి ఆక్రమణ పై గురువారం పీలేరు తహసిల్దార్ భీమేశ్వరరావు విచారణ చేపట్టారు. గ్రామానికి చేరుకుని వివాదాస్పద స్థలంలో పరిశీలించారు. ఇదే స్థలం తమ పేరుతో పట్ట ఉందని వ్యక్తి వాదించగా, పట్టా చూపమని అడిగిన అధికారులకు పట్టా మాత్రం చూపలేదు. ఇదే స్థలంలో నాలుగు సెంట్లు భూమిని స్థిర నివాసానికి ప్రభుత్వ అధికారులు పట్టా ఇచ్చారని బాధితురాలు పార్వతమ్మ తహసిల్దార్‌కు వివరించారు. స్పందించిన తహసిల్దార్ ఇరువర్గాలను పిలిపించి మాట్లాడారు. గ్రామ సమస్య కనుక ఒకరికొకరు సమన్వయం చేసుకొని పరిష్కరించుకోవాలనీ ఆయన సూచించారు.

## తాగునీటి సమస్యలపై దృష్టి సారించండి

**వాల్మీకిపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పై ఆయా పంచాయతీ కార్యదర్శులు దృష్టిసారించాలని స్థానిక ఎంపీడీవో మనోహర్రాజు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశభవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అరుణమ్మ గైర్హాజర్ కావడంతో ఎంపీటీసీ రాజేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, రోడ్లు, డ్రైనేజి తదితర అభివృద్ధి కార్యక్రమాలు త్వరిత గతిన పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా ఆరోగ్యశాఖ గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి వడదెబ్బకు ప్రజలు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మండలంలోని నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి చర్చించారు ఈ కార్యక్రమంలో తెదేపారాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకట్రమణ, జడ్పీటీసీ సభ్యులు నిర్మల, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రక్తదానం, వడ దెబ్బపై అవగాహన

**వాల్మీకిపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బోయపల్లి గ్రామంలో స్వయం సహాయక బృంద సభ్యులకు డాక్టర్ జులేక బేగం ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ క్షయ, కుష్ఠు, ఎయిడ్స్, సికిల్ సెల్ రక్తహీనత, రక్తదానం, వడ దెబ్బ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు రెండు వారాలకు పైబడి దగ్గు ఉండుట, ఆయాసం, ఛాతిలో నొప్పి, దగ్గినపుడు గళ్ళ వచ్చుట, రక్తం గళ్ళ లో కన్పించడం, బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం వంటి లక్షణాలు ఉంటే అది టి. బి. జబ్బు అని అనుమానించి సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవాలి. 18సంవత్సరాల పైబడిన వారు అందరు రక్తదానం చేయవచ్చు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చును. రక్తదానం చేయ దానికి యువత ముందుకు రావాలాన్నారు.ఉదయం 11గం నుండి సాయంత్రం 4గం వరకు ఎండలో తిరగడం లేదా పనులు చేయరాదని తెలిపారు. కూలి పనులు ఉదయం ఆరు గం నుండి పది గం వరకు సాయంత్రం నాలుగు గం పైన చేయాలని తెలిపారు. ఓ. ఆర్. ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకొని వాడుకోవాలని తెలిపారు. ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్. అరుణ, అంగన్వాడీ కార్యకర్త కళావ్వి, సంఘ మిత్ర రమణమ్మ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 12, 13వతేదీల్లో అసర్ల గంగమ్మ జాతర

**గాలివీడు, ఏప్రిల్ 10(ప్రభాతవార్త):**

మండల కేంద్రం నడింపల్లి, బలిజపల్లి సరిహద్దు ప్రాంతంలో పవిత్ర కుషావతి నదీ తీరాన వెలసిన శ్రీ అసర్ల గంగమ్మ తల్లి తిరునాల మహోత్సవం ఈ నెల 12, 13వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సబ్యులు తెలిపారు. అందులో భాగంగా గత రెండు రోజులుగా అమ్మవారని సోలెం తిప్పుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 12వ తేదీ శనివారం సిద్దలకూడు నైవేద్యంతో తిరునాల మహోత్సవానికి అంకురార్పణ చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు అదే రోజు అర్ధరాత్రి విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేసిన చాందినీ బండ్ల గ్రామోత్సవం, చెక్కభజనలు, కోలాటాలు, బాణసంచా డప్పు వాయిద్యాల మధ్య భక్తజనసందోహంతో నిండు తిరుణాలగా మారుతుంది. 13వ తేదీ ఆదివారం ఉదయం మహిళలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకోగా చివరి అంకం అసాదుని కథతో తిరుణాల మహోత్సవం ముగుస్తుంది.

## నిజమైన అర్హులకు న్యాయం చేస్తాం

**గాలివీడు, ఏప్రిల్ 10(ప్రభాతవార్త):**



సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం లో భాగంగా భూములు కోల్పోయిన నిజమైన అర్హులందరికీ న్యాయం చేస్తామని ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. గురువారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన తూముకుంట సోలార్ నిర్వాసితులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 మెగావాట్ల సోలార్ అదనపు పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం 114 ఎకరాల భూమిని గుర్తించగా అందులో 57 ఎకరాల ప్రభుత్వ స్థలం కాగా 57 ఎకరాలు డీకేటీ, అనుభవంలో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు బాధితుకలు నష్టపరిహారం అందిస్తామన్నారు. ఇందులో నిజమైన అర్హులు ఎవరైతే ఉంటారో వారందరికీ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### డంపింగయార్డులో మాత్రమే చెత్తాచెదారం వేయాలి

కుషావతి నగర్ స్థానికులు ఆర్డీఓను కలిసి కుషావతి నది (చిన్నేరు)లో చెత్తాచెదారం వేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో చెత్తాచెదారం వేయడం ద్వారా చుట్టుపక్కల నివాసం ఉంటున్న తాము అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఆర్డీఓ శ్రీనివాసులు చెత్తాచెదారం డంపింగ్ కోసం కేటాయించిన స్థలంలో మాత్రమే వేసేలాచర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అయితే గతంలోనే చెత్త డంప్ వేయడం కోసం కుంచిబండ వద్ద స్థలం కేటాయించామని పంచాయతీ వారు మాత్రం వినియోగించుకోవడం లేదని ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పంచాయతీ సిబ్బంది చెత్తను కేటాయించిన డంపింగ్‌యార్డులో మాత్రమే వేసేలా చర్యలు తీసుకోవాలని డీపీఓకు చరవాణి ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, ఆర్ఐ బాలాజీ, సర్వేయర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై ఫ్రూట్ కవర్ల సరఫరా

**రైల్వే కోడూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త...**

నియోజకవర్గంలోని మామిడి రైతులకు రాయితీపై ఫ్రూట్ కవర్లు ప్రభుత్వము నుండి మంజూరైనట్లు రైల్వే కోడూరు ఉద్యాన శాఖ అధికారులు ఆసియా, భాస్కర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మామిడి పంటల్లో పండ్ల కవర్ల వినియోగాన్ని గురించి రైతులకు ప్రత్యేకంగా సూచించారు. మామిడి పంట సాగులో ప్రధాన సమస్యలైన మంగు, మసి తెగులు పండు ఈగ, మచ్చ తెగులు తామర బోడితి తెగులు పిండి నల్లి, టెంక పురుగులు దాడి నుండి నాణ్యమైన పండ్లను దిగుమతి చేసుకునేందుకు ఈ కవర్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఒక రైతుకు గరిష్టంగా 10 వేల కవర్లను 50 రాయితీ పై సప్లై చేయడం జరుగుతుందని కావలసిన రైతులు ఒక కవర్ కి ఒక రూపాయి ఇరవై పైసలు సబ్సిడీని రైతు వాటా గా చెల్లించి ఉద్యాన శాఖ కార్యాలయంలో చిట్వేలి రైల్వేకోడూరులో కవర్లను పొందవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కవర్ల ద్వారా మామిడి కాపుకు చక్కటి రంగు ఏర్పడుతుందని వారు తెలియజేశారు.

## విశ్వంలో అంతర్జాతీయ సదస్సు

**కురబలకోట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శాస్త్రీయ, సాంకేతిక మేనేజ్‌మెంటు రంగాల్లో తాజా అభివృద్ధిపై చర్చించేందుకు రెండురోజులు పాటు అంతర్జాతీయ సదస్సు ఐసిఈ టిఎం 2కె-25 నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రమణారెడ్డి తెలిపారు. ఈ సదస్సు ఏప్రిల్ 11, 12వ తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనదలచిన వారు వెబ్‌సైట్ నందు పేర్లను నమోదు చేసుకోవచ్చునని ఆయన కోరారు.

## జూనియర్ కళాశాలలో నోటు పుస్తకాలు పంపిణి

**మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థినిలకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటు పుస్తకాలను గురువారం పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తోందని విద్యార్థినిలకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తోందని తెలిపారు. 2025-26 విద్యసంవత్సరానికి కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈ ప్రవేశాలలో జనరల్ కోర్సులు, వృత్తివిద్యాకోర్సులకు కూడా అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సీనియర్ అధ్యాపకులు శివపార్వతి, శ్రీదేవి, మాలతి, రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి

**మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని మే 20న సార్వత్రిక చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి తెలిపారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో గురువారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు ఎన్నో ఏళ్ళుగా పోరాటాలు చేసి సాధించుకొన్న కార్మికహక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, అధ్యక్షులు గంగాధర్, సలీంబాషా, వర్కింగ్ అధ్యక్షులు సురేష్‌కుమార్, గాలి చంద్ర, సికింధర్, వేణుగోపాల్‌రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**కురబలకోట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



సైబర్ సెక్యూరిటిపై అతిథో ఉపన్యాసం

సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి మోసాల బారిన పడకుండా విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని ముఖ్య అతిథి ఆర్యన్ రాజ్‌పుత్ అన్నారు. గురువారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటి విభాగం అధ్వర్యంలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియమ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా కొద్ది సైబర్ మోసాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. అమాయకులను టార్గెట్ చేసి సైబర్ కేటుగాళ్ళు అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ మాయాజాలంతో సామాన్యులనే కాక నమ్ముకొన్నవారిని సైతం బురిడి కొట్టిస్తున్న అనేక సంఘటనలు వెలుగు చూస్తున్నాయని తెలిపారు. డేటా సెక్యూరిటి పరిశోధనలు ఎక్కువగా జరుగుతున్నాయని విద్యార్థులు, అధ్యాపకులు వీటిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాదిపతులు డాక్టర్ గంగాదేవి, శివకుమార్, శివరంజని, రేవంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో ఐసిటి ల్యాబ్ ప్రారంభం

**రాయచోటి ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



రాయచోటి డైట్ కళాశాలలో ఆధునిక సాంకేతికతకు తోడ్పాటుగా ఐసిటి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ను రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్రీ వీరభద్రారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రారెడ్డి మాట్లాడుతూ, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, వీడియోలు, అనిమేషన్‌ల ద్వారా పాఠాలను ఆసక్తికరంగా బోధించవచ్చు. గణిత, శాస్త్రం, భౌగోళికం వంటి విషయాలలో విజువల్ డెమాన్‌స్ట్రేషన్లు అందించడం సులభం" అని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఇంటరాక్టివ్ లెర్నింగ్ టూల్స్ (అప్‌లు, గేమ్స్, క్విజ్‌లు) ద్వారా విద్యార్థుల ఆసక్తి పెరుగుతుంది. వారు స్వయంగా పరిశోధించి నేర్చుకునే అవకాశం లభిస్తుంది" అని చెప్పారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ అజయ్ కుమార్ మాట్లాడుతూ,"డిజిటల్ టెస్టులు, ఈపుస్తకాలు, సిమ్యులేషన్ల ద్వారా అభ్యాసాన్ని మెరుగుపరచవచ్చు. విద్యార్థుల ప్రగతిని ఆన్లైన్ ద్వారా గుర్తించి, వారికి సరైన మార్గనిర్దేశనం చేయవచ్చు" అని తెలిపారు.ఐసిటీ లెక్చరర్ అసదుల్లా మాట్లాడుతూ,"టెక్నాలజీ ద్వారా ఉపాధ్యాయులు నూతన బోధనా విధానాలు, శైలీలను నేర్చుకోవచ్చు. మూక్స్ , యూట్యూబ్. స్వయం వంటి ప్లాట్‌ఫామ్ల ద్వారా శిక్షణ పొందవచ్చు" అని వివరించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివభాస్కర్, రెడ్డప్ప రెడ్డి, జాఫర్, రెడ్డయ్య, నాగేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

**తొండూరు ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):**



స్థానిక తొండూరు మండలం లోని మదురు గ్రామంలో పల్లె భూదేవికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ 23,920.00 చెక్కును వారి స్వగృహానికి వెళ్లి అందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి అదేవిధంగాతొండూరు మండలం, మల్లెల గ్రామానికి చెందిన మొపూరి నందినికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 43,460.00 రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అబిమానులు కలిసి వెళ్లి జయప్రదం చేశారు.

## నేటి నుంచి రామేశ్వరంలో బ్రహ్మోత్సవాలు

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 10, ప్రభాత వార్త :**



నేటి నుంచి రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ శ్రీధర్, ఛైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంకురార్పణ, ధ్వజారోహణం, ఎదురు కోళ్ల మహోత్సవం, 12న హంస వాహనం, కళ్యాణోత్సవం, 13న నెమలి వాహనం, 14న పెద్ద పులి వాహనం, 15న రావణ బ్రహ్మ వాహనం, 16న వెండి పర్వత వాహనం, 17న శేష వాహనం, 18న నంది వాహనం, 19న గజ వాహనం, 20న రథోత్సవం, 21న వసంతోత్సవం, త్రిశూల వాహనం, వృషభరాజములచే బండలాగు పోటీలు, 22న ఊంజల్ సేవ, పుష్ప యాగం, ఏకాంత సేవ వుంటుందని వివరించారు.

# శ్రీ సీతా రాముల కళ్యాణం చూతము రారండి...


కోటి తలంబ్రాలు తీసుకు వస్తున్న శ్రీకృష్ణ చైతన్య సంఘం సభ్యులు


కళ్యాణోత్సవం ఏర్పాట్లు వివరిస్తున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు


సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన ఒంటిమిట్ట రామాలయం

వేడుకలను చూస్తుంటేఖఆంధ్ర అయోధ్య"ఏకశిలానగరం"(ఒంటిమిట్ట) అనేలా కనిపిస్తుంది. మిత్రులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. కళ్యాణ వేదిక గ్యాలరీలలో ఖివజ్ర కిరీటం, శ్రీ డైమెన్షనల్ వేంకటేశ్వరుడు కనిపించేలా ఏర్పాటు చేశారు.గ్యాలరీలలో 350 ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. భక్తులు కల్యాణం వీక్షించేందుకు 23 ఎల్ ఈడి స్క్రీన్లు సిద్ధం చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ప్రాంగణం మొత్తం రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఒంటిమిట్టకు తరలివచ్చిన అయోధ్య" అన్నట్టు శోభను సంతరించుకుంది. టీటీడీ ఎలక్ట్రికల్, గార్డెన్ విభాగాలు చేపట్టిన పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలయ సముదాయం, కళ్యాణ వేదిక వద్ద అద్భుతమైన ట్రస్ లైటింగ్‌తో ఏర్పాటు చేశారు.దేవాలయం, కళ్యాణ వేదికలను కలుపుతూ రహదారుల వద్ద వివిధ దేవతామూర్తులతో కూడిన 10 పెద్ద, 30 చిన్న విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇందులో లక్ష్మీ వెంకటేశ్వర, సీతా రామ, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణువు, విశ్వరూపం, దశావతారాలు వంటి పెద్ద కటౌట్లు ఉన్నాయి. అదేవిధంగా అష్టలక్ష్ములు తుంబురుడు అన్నమాచార్యులు వంటి చిన్న కటౌట్లు ఏర్పాటు చేశారు. గోపురం దీపాలంకరణ, ప్రాకారం చుట్టుపక్కల దీపాలంకరణ, శ్రీవేంకటేశ్వర స్వామి త్రీ డైమెన్షనల్ దీపాలంకరణ, ఆలయం వద్ద ఒకటి, కళ్యాణ వేదిక వద్ద మరొకటి విద్యుత్ డైమండ్ కిరీటాల నమూనా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.దాదాపు 100 మంది కార్మికులు ఈ విద్యుత్ అలంకారాలను తయారు చేయడానికి నెల రోజుల పాటు రాత్రింబవళ్ళు శ్రమించారు. కళ్యాణోత్సవం ఏర్పాట్లను టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు, టిటిడి ఈవో శ్యామల రావు, కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జేఈవో వీరబ్రహ్మం, కడప ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా పర్యవేక్షించారు. ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేదిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. టీటీడీ, జిల్లా అధికారుల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ,భక్తులకు తలంబ్రాల ప్యాకెట్లు సిద్ధం సిద్ధం చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు తెలిపారు.ఒంటిమిట్టలో శుక్రవారం సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య శ్రీ సీతారామ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాయుడు చెప్పారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాన భవనం మీటింగ్ హాల్‌లో ఛైర్మన్, ఈవో శ్రీ జె.శ్యామలరావు, జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీధర్ చెరుకూరి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, జెసి అదితి సింగ్, ఎస్పీ శ్రీ ఈజీ. అశోక్ కుమార్, సివిఎస్వో శ్రీ హర్షవర్ధన్ రాజుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను అదేశించారు. గురువారం బి.కొత్తకోట తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండలానికి చెందిన గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో వ్యవసాయ, ఉద్యాన పంటలు ఎంత విస్తీర్ణంలనో సాగుతున్నాయి, పంట దిగుబడి, చీడపీడల నివారణ, యాజమాన్య పద్దతులపై రైతులకు అందిస్తున్న సేవలపై సమీక్షించి వాటిపై తగు చర్యలు, సూచనలు జారీ చేశారు. పిజిఆర్ఎస్‌లో అందిన ధరఖాస్తులు ఎన్ని పరిష్కారం అయ్యాయి. రెవెన్యూ రీ సర్వే సదస్సుల్లో అందిన ధరఖాస్తులు పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, మండల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

## 29 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

**బద్వేల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**
మండలం తొటిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం జరగడం అయినది, ఈ కార్యక్రమంలో సంజీవిని హాస్పిటల్ బద్వేల్ డాక్టర్ శివ లలిత స్త్రీ వ్యాధి నిపుణులు వచ్చి గర్భిణీలకు వైద్య సేవలు అందించడమైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ లలిత మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహార లోపం రక్తహీనత లేకుండా గర్భిణీ సమయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు సురక్షిత కాన్పులను గురించి అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో కష్టతరమైన వారిని గుర్తించి ప్రత్యేక స్కానింగ్ కొరకు పై ఆసుపత్రులకు వైద్య పరీక్షల కొరకు రఫర్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ కె. చంద్రావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. వెంకటమ్మహెల్త్ సూపర్వైజర్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య పరీక్షలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషక పదార్థాలు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులు జరుగుతే జననీ సురక్ష యోజన, శిశు జనని సురక్ష పథకాల 108, 102 వాహనం ద్వారా అందజేయు సేవలను గురించి వివరించడమైనది. అదేవిధంగా పూర్వస్థ పిండ నిర్ధారణ చేయడం చట్ట రీత్యా నేరము కావున బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకొని పోయి బాలికల యొక్క నిష్పత్తి పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని బి వెంగయ్య హెల్త్ ఎడ్యుక్టర్ పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ మరియు బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్, జై చంద్రావతి కమిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం, ఏప్రిల్ 10 ప్రబాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కానీ ప్రజల గురించి పట్టించుకునే నాధుడే లేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజాసేవకే తన సమయాన్ని కేటాయించి ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులమత, ప్రాంత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటికే తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజల సుఖసంతోషాలు కోరే మన ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే వారి సమస్యలు పరిష్కరించడం జరిగింది.



## రోడ్డు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినత పత్రం

**లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 10 ప్రభాత వార్త**
రోడ్డు సౌకర్యం కల్పించాలని రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి కొనంపేట గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. కొనంపేట గ్రామ ప్రజలు మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని కలిసి కొనంపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ ప్రజలు మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా రోడ్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకులు యనమల మదన్ మోహన్ , ఏపీఐఐసి మాజీ చేర్మెన్ చంద్ర శేఖర్ రెడ్డి, కొనంపేట సర్పంచ్ లక్ష్మీ నారాయణ, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, ఆరీఫ్, నాగేశ్వర్ నాయుడు, కావలి ఆంజనేయులు, రెడ్డెప్ప, మల్లికార్జున నాయుడు, రజాక్, రంజిత్ రాయల్, హేమంత్, బోనాల ధన, తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కొనంపేట గ్రామ ప్రజలు

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి

**రామాపురం ; ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి రామాపురం మండలం, సుద్ధమల్ల గ్రామం, చింతలవాండ్లపల్లెలో గురువారం శ్రీరామచంద్ర సీతా లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా మంత్రి వర్యులకు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో మంత్రికి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు. మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచి గడకోట కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పాల్గొన్న మంత్రి

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలన


సీఎం పర్యటన ఏర్పాడ్లను పరిశీలిస్తున్న వాసు, మేడావిజయ శేఖర్ రెడ్డి

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**
ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్ట శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎంతో వైభవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాక ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డితో కలిసి టిడిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఏర్పాట్లును పరిశీలించారు. వాసు కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, అశోక్ కుమార్ తో సీఎం పర్యటన గురించి చర్చించారు. కళ్యాణ వేదిక వద్ద ఉన్న ప్రాంగణంలో, సీఎం స్టే చేసే టీటీడీ గెస్ట్ హౌస్ వద్దా ఏర్పాట్లు పరిశీలించారు.

## అశ్వవాహనంపై ప్రతాపరాముడి పార్వేట

**వాల్మీకిపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త::**
వాల్మీకిక్షేత్రంలోని శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 8గంటలకు స్వామివారు అశ్వవాహనంపై పార్వేటకు బయల్దేరారు. ఉదయం సుప్రభాతసేవ, మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, తిరుచ్చిలో స్వామివారి అలంకరణ, తిరుచ్చి ఉత్సవం, స్నపన తిరుమంజనం సేవలు వేడుకగా జరిగాయి. సాయంత్రం ఊంజల్ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం వాహన మండపంలో స్వామివారిని విల్లంబులు ధరింపజేసి పార్వేటకు సిద్ధం చేశారు. అశ్వవాహనంపై విల్లంబులతో భక్తులకు శ్రీరామచంద్రుడిగా దర్శనమిచ్చారు. పార్వేట మండపంలో ఆలయ సలహాదారులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు రాములవారి పార్వేట ఉత్సవం గురించి కథారూపంలో భక్తులకు వివరించారు. వేట అనంతరం స్వామివారు తిరుమాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి క్రిష్ణమూర్తి, సిబ్బంది నాగరాజ, భక్తులు పాల్గొన్నారు.


అశ్వవాహనంపై ఊరేగుతున్న శ్రీరామచంద్రుడు










